# ఫోటోషాప్ నేర్చుకోండి



# LEARN PHOTOSHOP

P.RAVI KUMAR

# ఫోటోషాప్ నేర్చుకోండి

రచన

**పట్టంశెట్టి రవి**


**SWATHI BOOK HOUSE**

# 28-22-20, Rahiman street, Arundelpet,
Vijayawada-520 002, Ph : 2432813, 98480 82432

www.navaratnabookhouse.com

# ఫోటోషాప్ నేర్చుకోండి

PHOTOSHOP

Writer :
***Pattamsetty Ravi***

**SWATHI BOOK HOUSE**
Cell : 9848082432

DTP :
***Pattamsetti Ravi***

**Rs. 200/-**

Printed :
**LAVANYA OFFSET PRINTERS**
Vijayawada - 2

# నా మాట

వ్యాపార రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగినవారు కాలదోషం వలన పాతాళలోకానికి దిగజారినవారు ఉన్నారు. ఉన్నతమైన పదవులను నిర్వహించి, జీవితంలో ఎదగలేని వారూ ఉన్నారు. కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేరి, మరలా మొదటి స్థితికి చేరినవారూ ఉన్నారు. కాని కాలానుగుణంగా తమను తాము మలుచుకున్న ఒక చేతిపని (Hand work) వాడు కాని లేక ఒక కళాకారుడు (Artist) ఎంతో అభివృద్ధి సాధించినట్లు చరిత్ర చెబుతుంది.

అంతేకాదు మారుతున్న Technology తో పాటు తమను తాము మలుచుకోలేని (Update) వారు ఎంత గొప్పవారైనా చరిత్రలో కనుమరుగైనావారూ ఉన్నారు. నేను చూసిది చెబుతున్నాను. నాకు తెలిసిన రాజ్‌కపూర్, వెంకట్రావు అనే ఇద్దరు ఆర్టిస్టులు చాలా మంచి చిత్రాలను గీసేవారు. గోడల మీద చాలా అలవోకగా ముత్యాల లాంటి అక్షరాలను వ్రాసేవారు.

కాని కంప్యూటర్‌లో 'ఫోటోషాప్' సాఫ్ట్‌వేర్ రంగ ప్రవేశం చేయడంతో ఈ ఆర్టిస్టులు ఎన్నో గంటలు కష్టపడి Create చేసే కళాకండాలను ఒక Computer Designer ఒక గంటలో ఎంతో సృజనాత్మకతో తయారుచేయగలుగుతున్నాడు. 100 మంది ఆర్టిస్టులు చేసే పనిని, ఫోటోషాప్‌లో ఒక వ్యక్తి ఒక గంటలో చేయవచ్చును. అందువలన ఈ ఆర్టిస్టుల బ్రష్‌లకు పనే లేకుండా పోయింది. ఎంతోమంది ఆర్టిస్టులు రోడ్డున పడ్డారు. వారిలో వెంకటరావు అనే ఆర్టిస్టు ఒకతను. ఇతనికి చదువు వుంది. కాలానుగుణంగా మారిన కంప్యూటర్ టెక్నాలజీ ఫోటోషాప్ గురించి తెలుసుకోలేదు.

అందరు ఆర్టిస్టులు అలా లేరు. వారిలో రాజ్‌కపూర్ అనే ఆర్టిస్టు ఫోటోషాప్, కొరెల్‌డ్రా మొదలైన గ్రాఫిక్స్ సాఫ్ట్‌వేర్‌ల గురించి తెలుసుకొని, తమని తాము

కాలానుగుణంగా మార్చుకొని ఎంతో అభివృద్ధిని సాధించారు. ఫోటోషాప్ ఒక అద్భుతమైన గ్రాఫిక్స్ సాఫ్ట్‌వేర్. ఈ ఫోటోషాప్ నేర్చుకుంటే కంప్యూటర్ రంగంలో ఎక్కడైనా ఉద్యోగం దొరుకుతుంది. ఎందుకంటే ముద్రణా రంగంలో, ఫోటోగ్రఫీలో, వెబ్ డిజైనింగ్‌లో, సినిమా రంగంలో మరియు వీడియోగ్రఫీలో ఈ ఫోటోషాప్ రారాజు.

మనలో చాలా మందికి పెన్సిల్, బ్రష్ మరియు రంగులతో మంచి ఆర్ట్స్ గీయాలని, గొప్ప ఆర్టిస్టులుగా ఎదగాలని కోరిక ఉంటుంది. "ఆర్ట్ అనేది ఒక కళ. ఆ కళ మనలో లేదు. మనది Artificial Mind కాదు. అది దేవుడిచ్చిన వరము" అని అనుకొని నిరాశ పడేవారికి ఫోటోషాప్ దేవుడిచ్చిన వరం.

పెద్దగా చదువు లేకపోయిన ఈ ఫోటోషాప్‌ని చాలా తేలికగా నేర్చుకోవచ్చును. ఫోటోషాప్ నేర్చుకుంటే ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగం దొరుకుతుంది. మీ చేతిలో ఒక కంప్యూటర్ ఉంటే చాలు మీరు ఉద్యోగం చేయనక్కర్లేదు. స్వయం ఉపాధికి ఫోటోషాప్ దగ్గరి దారి. మీరు కొంతమందికి ఉపాధిని కూడా కల్పించవచ్చును.

నాకు డి.టి.పి. రంగంలో అనగా PageMaker, Photoshop, CorelDraw మరియు Microshot Office లో10 సంవత్సరాల అనుభవం వుంది. ఫోటోషాప్‌లో నేను చాలా Designs చేశాను. ఫోటోషాప్‌లో నా అనుభవాన్ని మీకు పుస్తక రూపంలో అందిస్తున్నాను.

ఇట్లు

**పట్టంశెట్టి రవి**

# ఇందులో...


| | | |
|---|---|---|
| 1. | ఫోటోషాప్ చరిత్ర | 7 – 8 |
| 2. | ఫోటోషాప్ ప్రాధాన్యత | 9 – 10 |
| 3. | ఫోటోషాప్ నేర్చుకునే ముందు | 11 – 14 |
| 4. | ఫైల్ (Document) ని ఏ ఫార్మేట్‌లో Save చేయాలి ? | 15 – 16 |
| 5. | ఫోటోషాప్ ప్రారంభం | 17 – 20 |
| 6. | ఫోటోషాప్ టూల్స్ | 21 – 97 |
| 7. | ఫోటోషాప్‌లో పనిని సులభతరం చేసే లేయర్స్ | 98 – 106 |
| 8. | కళాత్మకమైన చిత్రానికి అందమైన ఎఫెక్ట్స్ | 107 – 111 |
| 9. | ఫోటోలను (Images) కాంతివంతంగా చేయడం | 112 – 114 |
| 10. | ఫోటోషాప్‌లోని మెను – అందులోని ఆప్షన్స్ పని తీరు | 115 – 128 |
| 11. | అందమైన ఫోటోలకు (Images) & Backgrounds కు Photoshop Filters | 129 – 140 |
| 12. | ఫోటోషాప్ 7.0లో లేనివి ఫోటోషాప్ CS6 లో ఉన్న కొత్తవి | 141 – 160 |

# ఫోటోషాప్ నేర్చుకోండి





## I. ఫోటోషాప్ చరిత్ర

ఫోటోషాప్‌కు *27* సంవత్సరాల చరిత్ర ఉన్నది. ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షించిన ఫోటోషాప్‌కు అసలు బీజాలు *1987*లోనే పడ్డాయి. అమెరికాలోని మిచిగాన్ యూనివర్శిటీలోని పిహెచ్‌డి చేస్తున్న థామస్‌నోల్ తన మాకింతోష్ కంప్యూటర్‌లో గ్రేస్కేల్ చిత్రాలను నలుపు తెలుపు రంగులు మాత్రమే ఉండే మోన్‌క్రోమ్ స్క్రీన్‌పై కనిపించేలా ఒక ప్రోగ్రామ్ రాశాడు. దానికి నోల్ 'డిస్ప్' అనే పేరు పెట్టాడు. ఈ ప్రోగ్రామ్ అతని తమ్ముడు జాన్‌నోల్ చూసి ముచ్చటపడి అన్నతో కలిసి స్వయంగా ప్రాజెక్ట్‌లో పాల్గొని 'ఇమేజ్‌ప్రో' అనే ఫోటో ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. *1988*లో ఇది పలువురిని ఆకర్షించడంతో దీనికి భవిష్యత్‌లో ఉన్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని నోల్ ద్వయం *1989*లో 'ఇమేజ్‌ప్రో'ను ఫోటోషాప్‌గా పేరు మార్చారు., స్కానర్లు తయారు చేసే బర్నేస్కాన్ అనే సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని స్కానర్స్‌తో పాటే *200* ఫోటోషాప్ కాపీలను అమ్మగలిగారు. *1988*లోనే ప్రఖ్యాత అడోబ్ సంస్థ ఫోటోషాప్ పంపిణీ హక్కులను పొందింది. నోల్ ద్వయం ఫోటోషాప్ సాఫ్ట్‌వేర్‌ను యూజర్ ఫ్రెండ్లీగా మార్చేందుకు తీవ్రంగా కృషిచేస్తూ ఎప్పటికప్పుడు మార్పులు చేర్పులు చేస్తూ వచ్చారు.

*1990* నాటికి *1.0.4* వెర్షన్‌ను, *1991* జూన్‌లో *2.0* వెర్షన్‌ను విడుదల చేశారు. ఈ రెండవ వెర్షన్ మాక్ ప్లాట్‌ఫాం పైనే పని చేస్తుండడంతో *1992* నవంబర్‌లో మ్యాక్, విండోస్‌ల్లో పని చేసే విధంగా *2.5* వెర్షన్ విడుదల చేశారు. పర్సనల్ కంప్యూటర్స్ అభివృద్ధి ప్రపంచవ్యాప్తం అవుతున్న అదే సందర్భంలో విండోస్‌లో పని చేసే విధంగా ఫోటోషాప్ రావడంతో అదే



*మైలురాయిగా మారింది. బాగా పాపులర్ అయిన ఫోటోషాప్ సాఫ్ట్‌వేర్ ఆ తరువాత ఖండాంతర ప్రజలు ఆదరణ చూరగొంది. 1994 సెప్టెంబర్‌లో 3.0 వెర్షన్‌ను విడుదల చేశారు. ఈ వెర్షన్ నుండి లేయర్లు పాలెట్ల సదుపాయాన్ని కల్పించారు. ఈ 3.0 వెర్షన్ అన్ని రకాల ప్లాట్‌ఫాం పైనా పని చేసే విధంగా రూపొందించారు.*

**1996** నవంబర్‌లో విడుదల చేసిన **4.0**లో అడ్జస్ట్‌మెంట్ లేయర్స్‌తోపాటు యాక్షన్స్ మాక్రోస్‌ను రూపొందించారు. **1998** మే లో **5.0** వెర్షన్‌ను విడుదల చేశారు. ఈ వెర్షన్‌లో కలర్‌మేనేజ్‌మెంట్‌ను, ఫోటో ఎడిటింగ్‌లో కీలకం అయిన మాగ్నటిక్ లాసో టూల్‌ను ప్రవేశ పెట్టారు. **1999** ఫిబ్రవరిలో **5.5**లో వెర్షన్‌ను అందిస్తూ దానికి తోడుగా ఇమేజ్ రెడీని జతగా అందించారు. అప్పటికే ఇంటర్‌నెట్ (వెబ్) ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందడంతో సేవ్ ఫర్ వెబ్‌ను, ఎక్స్‌ట్రాక్ట్‌ను పరిచయం చేశారు.

**2000** సెప్టెంబర్‌లో విడుదలైన **6.0** వెర్షన్‌లో వెక్టర్ షేప్స్, ఆధునీకరించిన యూజర్ ఇంటర్‌ఫేస్, లెక్వి పై ఫిల్టర్, లేయర్ స్టయిల్స్, బ్లెండింగ్ ఆప్షన్స్ పరిచయం చేశారు. **2002**లో విడుదలయిన **7.0** ఫోటోషాప్ చరిత్రలో కీలకమైనది. ఇది ఫోటోషాప్ పరిపూర్ణతను ప్రజలకు చూపింది. మనిషి జీవితంలో కీలక దిశగా పోల్చే కౌమార దశలాంటిదే ఫోటోషాప్ చరిత్రలో **7.0** వెర్షన్. ఇందులో పూర్తిస్థాయి వెక్టార్ టెక్ట్స్ తయారు చేసుకునే సౌకర్యం హీలింగ్ బ్రష్, కొత్త పెయింటింగ్ ఇంజన్ వంటి పరిచయం చేశారు. డిజిటల్ కెమెరా నుండి ఫోటోషాప్‌లోకి ఫో టోలను తెచ్చుకునే సౌకర్యాన్ని కూడా కల్పించారు.

**2003** అక్టోబర్‌లో క్రియేటివ్ షూట్‌గా మార్చి **8.0** వెర్షన్ అందించారు. **2005** ఏప్రిల్‌లో ఫోటోషాప్ సిఎస్2 **9.0** వెర్షన్ వచ్చింది. ఫీచర్స్‌ను అందిస్తూనే అవసరం అయిన వాటిని ఆధునీకరించారు. స్మార్ట్ ఆబ్జెక్టివ్స్, స్పాట్ హీలింగ్ బ్రష్, రెడ్ఐ టూల్, లెన్స్ కరెక్షన్ ఫిల్టర్, స్మార్ట్ షార్పెన్, స్మార్ట్‌గైడ్ వంటివి పరిచయం చేశాడు. **2007** ఏప్రిల్‌లో సి.ఎస్3 **10.0** వెర్షన్ విడుదల చేశారు. ఆధునాతన ఫీచర్స్‌ను ఇందులో అందించారు. ఇది విండోస్ విస్టాను మాత్రమే సపోర్టు చేస్తుంది. ఇందులో యూజర్ ఇంటర్‌ఫేస్‌లో కూడా చాలా మార్పులు చేశారు. బ్లాక్ & వైట్ కన్వర్షన్ అడ్జస్ట్‌మెంట్, స్మార్ట్‌ఫిల్టర్స్ క్విక్ సెలెక్షన్ టూల్, ఛానల్ మిక్సర్, ఆటోఎలైన్, ఆటోబ్లెండ్, మొబైల్ గ్రాఫిక్స్ వంటివి ఉన్నాయి.

# 2. ఫోటోషాప్ ప్రాధాన్యత

ఒకప్పటి ప్రింటింగ్ రంగంలోని కంపోజింగ్ విధానంతో పోలిస్తే ప్రస్తుత DTP ఒక అద్భుతమని చెప్పాలి. హద్దులు (Limitations) లేని DTP ముద్రణారంగాన్ని ఏ విధమైన మలుపులు త్రిప్పిందో అందరికీ తెలిసిందే. DTP రంగప్రవేశం చేస్తూనే డిజైనింగ్ రంగంలో కూడా తన ప్రభావం చూపింది. అప్పటి వరకూ బ్లాక్ & వైట్ డిజైన్లలోనే కాక కలర్ డిజైన్లలో సైతం టెక్స్ట్‌ని ఉంచడం పెద్ద సమస్యగా ఉంచేది. DTP అభివృద్ధి చెందడంతో ఆ సమస్య చాలావరకూ తీరిపోయింది.

గత కొన్ని సంవత్సరాలుగా DTP రంగం మరో మలుపు తిరిగింది. కేవలం అక్షరాలను కూర్చడం మాత్రమే కాక మల్టీకలర్ ప్రింటింగ్‌కి అవసరమైన కలర్ డిజైన్లను రూపొందించే స్థాయికి మారింది. అనేక రకాల కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ల అధునాతన వర్షన్స్ రంగప్రవేశంతో కంప్యూటర్ ఆపరేటర్లే ఆర్టిస్ట్‌లుగా మారారు. ఒకప్పుడు ఎంతో పేరుప్రఖ్యాతులు పొందిన చిత్రకారులు తమ స్ప్రేగన్‌లు, డ్రాయింగ్‌బోర్డ్‌లు, కత్తెర్లు, బ్రష్‌లూ మొదలైన వాటిని అటకెక్కించి, కీబోర్డ్, మౌస్‌లను ఆశ్రయించక తప్ప లేదు. ఇప్పుడు అటువంటి వారు కంప్యూటర్ మెదడుకు తమ ఆలోచనలను జోడించి అద్భుతాలు సృష్టిస్తున్నారు.

ఫోటోషాప్, కొరెల్‌డ్రా, అడోబ్ ఇల్లస్ట్రేటర్, 3డి మేక్స్ వంటి అనేక సాఫ్ట్‌వేర్లు ప్రస్తుత డిజైనింగ్ రంగంలో ప్రముఖపాత్ర పోషిస్తున్నాయి. వీటిలో 'ఫోటోషాప్' అన్నిటికంటే ఎక్కువగా ఉపయోగించబడుతోంది. అడోబ్ సంస్థ వారి ఈ సాఫ్ట్‌వేర్ కేవలం వ్యాపారాత్మక అవసరాలకే కాక సామాన్య ప్రజానీకానికి కూడా తమ ఫోటోలను ఎడిట్ చేసుకోవడం, కావలసిన ఫార్మేట్‌లోకి మార్చుకోవడం వంటి చిన్న చిన్న అవసరాలకు చక్కగా ఉపయోగపడడంవల్ల దీని ఉపయోగం నానాటికీ పెరుగుతోంది. ఈ విషయాన్ని గ్రహించిన అనేక సంస్థలు ఇప్పటికే 'ఫోటోషాప్' ఉపయోగించుకోవడానికి శిక్షణ ఇవ్వడం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాయి. ఈ పరిస్థితిలో 'ఈ పుస్తకం' తనదైన శైలిలో 'ఫోటోషాప్' శిక్షణ కోసం ముద్రించబడింది. కేవలం DTP ఆపరేటర్లు, డిజైనింగ్ ఆర్టిస్ట్‌లకు మాత్రమే కాక కంప్యూటర్‌ని ఉపయోగించగల అందరికీ ఈ పుస్తకం చక్కగా ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాం.



'ఫోటోషాప్'ని నేర్చుకొనే ముందు అసలు 'ఫోటోషాప్' ఎటువంటి అవసరాలకు ఉపయోగపడుతుందో తెలుసుకోవాలి. సాధారణంగా 'ఫోటోషాప్' అనగానే ఫొటోల బ్యాక్‌గ్రౌండ్స్ మార్చడం, కలర్ టచింగ్స్, రంగులు మార్చడం, బ్లాక్ & వైట్ చిత్రాలకు రంగులు వేయడం మొదలైనవి గుర్తుకువస్తాయి. ఫోటోషాప్ గురించి నేర్చుకొనే కొద్దీ దానితో సాధించగల పనుల విశ్వరూపం ఏమిటో తెలుస్తుంది. అసలు ఒక్కమాటలో చెప్పాలంటే 'ఫోటోషాప్' తో అసాధ్యమనేది ఏదీ లేదు. ఫోటోషాప్‌కి **Plug-ins** గా లభిస్తున్న అనేక థర్డ్‌పార్టీ సాఫ్ట్‌వేర్లు ఫోటోషాప్ వినియోగాన్ని మరింత సులభతరం చేయడం మాత్రమే కాక దాని పరిధిని మరింత విస్తృతపరుస్తున్నాయి. ఫోటోషాప్‌లో పనిచేయడం అంటే కొంత కష్టం ఉన్నప్పటికీ దానికి అలవాటుపడితే ఒక వీడియోగేమ్ ఆడినట్టు సరదాగా అన్పిస్తుంది.

'ఫోటోషాప్'తో పనిచేసే వారికి చక్కటి ఆలోచనలతో పాటు శ్రమించే గుణం కూడా ఉండాలి. విసుగుదల అంటే ఏమిటో తెలియని వారు మాత్రమే ఫోటోషాప్ పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకోగలరు. పని తొందరగా పూర్తి చేయాలనే హడావిడి ఉన్నవారు, అసహనాన్ని అదుపులో ఉంచుకోలేని వారు 'ఫోటోషాప్' జోలికి రాకుండా ఉంటేనే మంచిది. 'ఇంకా నేర్చుకోవాలి' అనే తపన ఉన్న వారికి ఫోటోషాప్ మంచి అవకాశాలను అందిస్తుంది.

సుమారు 27 సంవత్సరాల క్రితం విడుదలైన ఫోటోషాప్ మొదటి వర్షన్‌కి, ఇప్పటి ఫోటోషాప్ 7.0 వర్షన్‌కీ ఎంతో తేడా ఉంది. ఫోటోషాప్ 7.0 వర్షన్ నేర్చుకోవడం మరియు ఉపయోగించుకోవడం ఎంతో సులభతరంగా ఉంటుంది. అందువలన ఈ పుస్తకంలో ఫోటోషాప్ 7.0 వర్షన్ గురించి చాలా చక్కగా మరియు వివరంగా చెప్పబడినది. ప్రస్తుతం క్రొత్త వర్షన్ ఫోటోషాప్ **CS6** అందుబాటులో వుంది. కనుక ఈ ఫోటోషాప్ 7.0 వర్షన్‌లో లేని, ఫోటోషాప్ **CS6** లో వున్న క్రొత్త టూల్స్ మరియు ఆప్షన్స్ గురించి కూడా ఈ పుస్తకంలో వివరంగా చెప్పడం జరిగింది.



# 3. ఫోటోషాప్ నేర్చుకునే ముందు

ఫోటోషాప్‌లోకి వెళ్లే ముందు మనం ప్రింటింగ్ టెక్నాలజి, Display టెక్నాలజి, ఇమేజ్ ఫార్మేట్స్ మరియు కలర్స్ గురించి తెలుసుకుందాం.

ఎందుకంటే మనం తయారుచేసే Image లేక Design ప్రింటింగ్ కొరకు అయితే ఒక రకంగానూ, Display కొరకు అయితే మరొక రకంగానూ Create చేయవలసి వుంటుంది.

**ప్రింటింగ్‌లోని రకాలు :**

1) లెటర్ ప్రెస్ ప్రింటింగ్

2) ఆఫ్‌సెట్ ప్రింటింగ్

3) స్క్రీన్ ప్రింటింగ్

4) మల్టీకలర్ ప్రింటింగ్

5) డిజిటల్ ప్రింటింగ్

6) ఫ్లెక్సీ ప్రింటింగ్

**Display Image :**

1) వెబ్ ఇమేజ్

2) వీడియో ఇమేజ్

ఫోటోషాప్‌లో మనం Image ని Create చేసే ముందు Colour Mode ని ముందుగానే Select చేసుకోసుకోవాలి.

## అందాన్ని ఇనుమడింపజేసే రంగులు

Photoshop లో Design చేసేటప్పుడు మనం రంగులకు చాలా ప్రాధాన్యత ఇవ్వాలి. ఎందుకంటే ప్రకృతి అంతా వివిధ అందమైన రంగులతో నిండి ఉంది. రంగులు మనస్సును రంజింపజేసి ఆహ్లాదాన్ని ఇస్తాయి. అంతేకాకుండా రంగులతో మన మనస్సులోని భావాన్ని చాలా చక్కగా వక్తీకరించవచ్చును. మనం Design ని ఎంత కష్టపడి Create చేసినా, అందులోని సరియైన Colors ని ఉపయోగించలేకపోయినచో ఆ Design మనస్సును చూరగొనలేదు.

**COLOR MODES :**

**1. RGB (Red, Green, Blue) :**

RGB Mode ని డిజిటల్ ప్రింటింగ్ Images కి, వీడియో గ్రాఫిక్స్ Images కి మరియు Film recorders కి బాగా ఉపయోగిస్తారు. మిగిలిన Color Modes కంటే Color Corrections కి మరియు Color depth కి RGB Mode బాగా ఉపయోగపడుతుంది.



## CMYK (Cyan, Majenta, Yellow, Black) :

ఆఫ్‌సెట్ ప్రింటింగ్‌కి మరియు Text ప్రింటింగ్‌కి CMYK Colour Mode ని ఉపయోగిస్తారు. మనం తయారుచేసే Image ఆఫ్‌సెట్‌లో ప్రింట్ చేయాలనుకంటే ఫోటోషాప్‌లో New File ని CMYK Mode లో Open చేసుకొని Design చేయడం చాలా ఉత్తమం.

అలాకాక ముందుగా RGB Mode లో Design చేసి ఆ తరువాత File ని CMYK Mode లోకి మారిస్తే కలర్‌లో కొంత తేడా కనిపిస్తుంది. కాబట్టి Image ని Create చేసే ముందే దానిని ప్రింట్ చేసే విధానాన్ని బట్టి ముందుగా Color Mode ని Select చేసుకోవాలి.

***Note :*** *ఇక్కడ CMYK లో C = Cyan, M = Majenta, Y = Yellow అయినప్పుడు K = Black ఎందుకు అయింది ? ఎందుకంటే B = Blue మరియు B = Black కాబట్టి B = Blue, K = Black గా మార్చారు.*

## Grayscale Color Mode :

Color Image ని బ్లాక్ & వైట్‌లోకి మార్చుకోవచ్చు.

***Note :*** *ఒకసారి Color Image ని Grayscale Mode (Black & White) లోకి మార్చి Save చేసిన తరువాత మరలా Grayscale Image (Black & White) Color Mode లోకి మారదు.*

కాబట్టి Color Image ని Black & White లోకి మార్చే ముందు Original Color Image యొక్క Duplicate Image ని తయారుచేసుకోవటం చాలా ఉత్తమం.

## Indexed Color Mode :

GIFs లేదా Web Images తయారుచేయడానికి Indexed Color Modeని ఉపయోగిస్తారు.

### Bitmap Images :

Grayscale లేకుండా Black & White Images ని మరియు High Resolution Line Art Images ని తయారుచేయడానికి ఉపయోగిస్తారు.

## Lab Mode :

ఈ Lab Mode ని ఫోటోషాప్ ఆర్టిస్టులు అరుదుగా ఉపయోగిస్తారు. ఎందుకంటే ఈ Lab Mode అన్ని Color Modes లాగా End point కాదు.



**RESOLUTION :**

Photoshop లో పనిచేసే ముందుగా Resolution అంటే ఏమిటో తెలుసుకోవలసి ఉంది. Bitmap Images అన్నీ ఒక నిర్ణీత సంఖ్య గల Pixels తో నిర్మించబడి ఉంటాయి. ఒక అడ్డువరుస, నిలువు వరుసలలో ఉండే Pixels సంఖ్యలే ఆ Image పొడవు, వెడల్పులను సూచిస్తాయి. ఒక యూనిట్‌లో ఉండే Pixels సంఖ్యని Resolution అంటారు. ఇక్కడ Unit అనేది Inch లేదా Cm. కావచ్చు. అయితే సాధారణంగా Resolution ని Pixels Per Inch గానే సూచిస్తారు.

Resolution ఎంత ఉండాలనేది మనం చేయబోతున్న పని దేనికి సంబంధించినదనే అంశంపై ఆధారపడి నిర్ణయించవలసి ఉంటుంది. మనం డిజైన్ చేయబోతున్న Image ని కంప్యూటర్ మోనిటర్‌పై చూడడానికి లేదా Web Site లో ఉపయోగించుకోవడం వంటి వాటికి ఉపయోగించదలిస్తే దానికి 72 Pixels/Inch రిజల్యూషన్ సరిపోతుంది. దీనినే 72 dpi (dots per inch) గా వ్యవహరిస్తాం. అలా కాక ఆ Image ని ప్రింటింగ్ అవసరాలకు ఉపయోగించదలిస్తే దానికి Resolution 150 నుంచి 300 వరకూ ఇవ్వవలసి ఉంటుంది. భవిష్యత్‌లో ఆ Image ని బాగా Enlarge చేసి ఉపయోగించుకోవలసిన అవసరం ఉంటుందనుకొంటే 300 కంటే ఎక్కువ రిజల్యూషన్ ఇవ్వవలసి ఉంటుంది.

మనం Create చేస్తున్న File సైజు పూర్తిగా దాని Resolution పైనే ఆధారపడి ఉంటుంది. Resolution పెరిగే కొద్దీ ఫైల్ సైజు బాగా పెరిగిపోతూంటుంది కనుక అవసరమైన దానికంటే ఎక్కువ రిజల్యూషన్‌ని ఎన్నుకోవడం సమర్థనీయం కాదు. అయితే ఆ Image యొక్క Quality రిజల్యూషన్ పైనే ఆధారపడి ఉంటుందనే విషయం మరిచిపోకూడదు. అందుచేత అవసరాన్ని బట్టి తగినంత రిజల్యూషన్‌ని ఎన్నుకోవాలి. ఇది అనుభవం మీద చక్కగా అర్థమవుతుంది.

**MODE :**

ఇక తరువాతి అంశం Mode మనం Create చేయబోతున్న Image బ్లాక్ & వైట్‌లో ఉండాలా, Color లో ఉండాలా, Color అయితే ఏ తరహా Color అనేది ఇక్కడ సూచించాలి. బ్లాక్ & వైట్‌లో కూడా కేవలం Line Drawing అయితే Bitmap ని, అందులో Gray Scales అవసరం అనుకొంటే Gray Scale నీ తీసుకోవచ్చు. అలాగే Color అయితే డిస్‌ప్లే, డిజిటల్ ప్రింట్స్, కలర్ ప్రింటవుట్స్ వంటి అవసరాలకు RGB ని, ప్రింటింగ్ అవసరాలకు అయితే



CMYK ని, ఫోటో CD ల వంటివి తయారుచేసుకొని వివిధ అవసరాలకు అంటే డిస్‌ప్లే, ప్రింటింగ్ వంటి అన్ని రకాల అవసరాలకూ ఉపయోగించుకొనే ఉద్దేశ్యం ఉంటే LAB కలర్‌నీ ఎన్నుకోవాలి.

## CONTENTS :

ఇక చివరి అంశం 'Contents' లో Background Color ని ఎన్నుకోవచ్చు. White ని సెలెక్ట్ చేసుకొంటే White Background వస్తుంది. Background Color ఆప్షన్‌ని సెలెక్ట్ చేసుకొంటే ప్రస్తుతం Photoshop Tool Box లో Background గా ఎంపిక చేసి ఉన్న రంగు Background గా వస్తుంది. లేదా Transparent ఆప్షన్‌ని ఎన్నుకోవచ్చు.

అన్ని ఎంపికలూ పూర్తయి, New డయలాగ్ బాక్స్‌లో O.K. ఇవ్వగానే స్క్రీన్‌పై ఒక కొత్త Window కన్పిస్తుంది. ఇది Active Window. (ఫోటోషాప్‌లో ఒకేసారి ఎన్ని ఫైల్స్‌ని అయినా Open చేసుకోవచ్చు. అయితే ఒక్కటి మాత్రమే Active Window గా ఉంటుంది). ఈ విండోలో కన్పించే తెల్లని భాగమే ఇప్పుడు మీరు బొమ్మలు వేయవలసిన Canvas అన్నమాట. ఈ Window క్రింది భాగంలో మౌస్‌తో పట్టుకొని Drag చేస్తే విండో సైజు పెరుగుతుంది. అయితే Canvas సైజు పెరగకపోవడం గమనించండి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Photoshop+Nerchukondi**

* * *